తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
29 ఏప్రిల్ 2025
సంపుటి : 2
సంచిక : 292
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## లోకాయుక్త ఉపలోకాయుక్తల ప్రమాణం



### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

హైదరాబాద్,ఏప్రిల్28 **(తరంగాలు)**
హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని

మిగతా 2లో

### నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

- అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- మ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు


2లో

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్


2లో

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

- ఎక్కడా కానరాని మహిళలు
- కెసిఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్




## పద్మభూషన్ అందుకున్న బాలకృష్ణ



రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ
2లో

## అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి



- నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనిచేయాలి
-అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క స్పష్టీకరణ
2లో

## తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా



- తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు
- అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించినకెసిఆర్
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్,కెమటిరెడ్డి

నల్గొండ,ఏప్రిల్28**(తరంగాలు)**
తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చు కుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు.

- మిగతా 2లో పేజీలో

## సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం



- సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్
-హెచ్ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్28**(తరంగాలు)**
తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది.

మిగతా 2లో

# తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

(మొదటి పేజి (తరువాయి)



తెలంగాణ ఇచ్చినదేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్ధం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థం తగ్గింది.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

హైదరాబాద్,ఏప్రిల్28):బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

శ్రీనగర్,ఏప్రిల్28ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి
వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

# పద్మభూష్ణ అందుకున్న బాలకృష్ణ

న్యూఢిల్లీ,ఏప్రిల్28 ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు.

# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్



హైదరాబాద్,ఏప్రిల్28 తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు.

# సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం



సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

# లోకాయుక్త,ఉపలోకాయుక్తల ప్రమాణం







(మొదటి పేజి (తరువాయి)

ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

# అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

హైదరాబాద్,ఏప్రిల్28 మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశిరచుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం.

ఈ ఏడాది నిర్దేశిరచుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత పక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూ తనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది.

అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు- చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయి స్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ-, చిరుధాన్యాల పట్టీ-లు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం.

# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 28(తరంగాలు) ఖమ్మం :తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ,పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే సంస్థలుగా పనిచేస్తున్నాయని అన్నారు.పోస్టర్లు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల్లో,ముఖ్య ప్రాంతాల్లో ప్రదర్శించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక అగస్త్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డా.బి.పురంధర్, ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకటరామయ్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్





చెన్నారావుపేట ఏప్రిల్ 28 (తరంగాలు) రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ,వో గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సాహకాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ చిట్టే రవి, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరే సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ,గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జొన్నతుల మహేందర్. రెడ్డి, మండల. నాయకులు బొంత శ్రీనివాస్, చెవ్వ వెంకన్న, ఈర్య నాయక్, ముదురు కోళ్ల సాంబయ్య, పాలకవర్గ సిబ్బంది శ్రీనివాస్, సలీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఊర చెరువు భూములను కాపాడాలి

### ప్రజావాణి లో ధర్మరావుపేట గ్రామస్తుల ఫిర్యాదు



గణపురం ఏప్రిల్ 28 తరంగాలు: ధర్మారావుపేట ఊరచెరువు శిఖం భూమి కబ్జాకు గురైందని చెరువు భూములను కాపాడాలని సోమవారం కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణిలో ధర్మరావుపేట గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వ్యవసాయ సాగుభూమిగా చిత్రికరి స్తూకొందరు దళారులు అధికారులు నాయకులు సింగరేణి ఓ సి త్రి భూ సేకరణ ఎంజాయిమెంట్ నమోదు చేసి డబ్బులు తీసుకునేలా ఒప్పందం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్ డి ఓ సింగరేణి జీ యం వేరు వేరుగా వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు చెరువు భూములకు హద్దులు ఏర్పాటు చేసి భూములను రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

# రామదాసు భక్తమండలికి 200 కిలోల కళ్యాణ తలంబ్రాలు



గణపురం ఏప్రిల్ 28 తరంగాలు: మండలంలోని చెల్పూర్ శ్రీ భక్త రామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతా రాముల కళ్యాణం కొసం కోటి గోటి తలంబ్రాలు అందజేశారు. శ్రీరాముని కళ్యాణం అనంతరం భక్తులకు తలంబ్రాలు అందజే యడం ఆనవాయితీ కాగా చెల్పూర్ భక్త రామదాసు భజన మండలి కి 200 కిలోల కళ్యాణ తలంబ్రాలను ఈవో రమాదేవి రామదాసు తిరుపతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

**తహశీల్దార్లు వెంకటేశ్వర్లు,తఫజ్జుల్ హుస్సేన్ లు- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**



ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 28(తరంగాలు) ఖమ్మం,నేలకొండపల్లి :భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్ లు అన్నారు .ఆదివారం నేలకొండపల్లి మండలం అనాసాగరం, మంద్రాజుపల్లి, చందాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్,నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు.రైతులకు,అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు.పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు.భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు.గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి,ఎవరైనా ప్రభుత్వ, భూదాన్,అసైన్డ్, ఎండోమెంట్,వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు.హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా అనాసాగరం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 86, మంద్రాజుపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 42 దరఖాస్తులు, చందాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 24 దరఖాస్తులను అధికారులు స్వీకరి ంచారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్ఐలు రవి, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ సహకార సంఘ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం జరిగినవి



చెన్నారావుపేట ఏప్రిల్ 28 (తరంగాలు) చెన్నారావుపేట మండలంలోనిఅమీనాబాద్ సహకారసంఘంపరిధిలోనిఅమీనాబాద్ ఎల్లాయగూడెం పాపయ్యపేట బొజేరువు మరియు తిమ్మారా నిప హాడ్ సెంటర్లో ప్రారంభించడం జరిగింది ప్రారంభోత్సవం అనంతరం సహకార సంఘం అధ్యక్షులు మురహరి రవిమాట్లాడుతూఅమీనాబాద్ సహకార సంఘం పరిధిలోని రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరతోపాటు క్వింటాల్ కి 500 రూపాల బోనస్ ఇవ్వడం జరుగుతుంది వరి ధాన్యాన్ని ఆరబోసి తాలు లేకుండా సెంటర్ కి తీసుకురావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గంతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతడి వీరారెడ్డి మాజీ మాజీ సర్పంచులు సిద్ధన రమేష్ జాటోత్ స్వామి డి. సి. ఓ. ఆఫీస్ నుండి నోడల్ ఆఫీసర్ డి విమల గారు ఏవో గోపాల్ రెడ్డి ఏ ఈ ఓ కళ్యాణి తిరుపతి జ్యోతి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య మొగిలి వెంకట్ రెడ్డి ముస్కు ఐలయ్య భూక్య హుస్సేన్ బండి స్వరూప గడ్డల స్వరూప మల్లాడి వీరారెడ్డి దొంతరబోయిన కొమ్మాల అనుముల రవి మాదారపు నరసయ్య మరియు వివిధ గ్రామాల చెందిన రైతులు బండి హరీష్ ధరావత్ రాములు సంపత్ రెడ్డి మంచాల సదయ్య కనకమల్లు నరసింహస్వామి దేవ్ సింగ్ భాస్కర్ చంద్రశేఖర్ ఎటుకూరి జయరాజు పుట్టి భాస్కర్ సతీష్ రాజు అనిల్ సాల్మన్ రాజు ఆర్లయ్య రఫీ కస్పా కుసుమ సతీష్ సీఈఓ పులి రమేష్ స్టాఫ్ ఎల్లయ్య ప్రవీణ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# సంగబత్తుల ఆశయ సాధనకు కృషి చేయాలి



పాలేరు ఆర్సీ,28 ఏప్రిల్ (తరంగాలు) : సంగబత్తుల వెంకటరెడ్డి తన బాల్యదశ నుండే కమ్యూనిస్టు ఆశయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడిన మహోన్నతమైన నేత అని సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ అన్నారు. వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం కూసుమంచి మండలం , గైగొళ్ళపల్లి గ్రామంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యర్థులు ఆయనను రాజకీయంగా ఎదుర్కొన లేక, భౌతిక దాడులు జరిపినా.. ఆస్తులు ధ్వంసంచేసినా, అక్రమ కేసులు బనాయించినా, జైలు జీవితం అనుభవించినా, ఎన్ని నిర్భంధాలు ఎదురైనా అనేక సంఘటనలు ఎదుర్కొని మొక్కవోని మానసిక ధైర్యంతో ఎదుర్కొని, తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలో జీవించిన ఆదర్శ కమ్యూనిస్టు అని కొనియాడారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, పేద గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాడారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్ల లింగయ్య, మండల సమితి సభ్యులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాండు రంగచారి, జిల్ల శంకర్, జిల్ల గురవయ్య, లాల్ సింగ్ తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్యా శ్రీకాంత్, గైగొళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, నాయకులు శంకర్, ధరావత్ మల్సూర్, ఏఐకేఎస్ మండల కార్యదర్శి భూక్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు...ఆరోగ్యం ముద్దు..

- **ప్రభుత్వ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం**
- **మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి**
- **కూసుమంచి సంతలో అవగాహన**




పాలేరు ఆర్సీ,28ఏప్రిల్ ( తరంగాలు) : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలంటూ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందరికీ వినూత్న రూపంలో అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలలకు సెలవు రోజున జన సమూహం ఉండే ప్రాంతాలకు వెళ్లి మత్తుతో కలిగే నష్టాలను వివరిస్తూ అందరిలో ఆలోచనను రేకెత్తిస్తున్నారు. మద్దిరాల మండలం, గోరంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాచకొండ ప్రభాకర్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. డ్రగ్స్ నిర్మూలనకు తన వంతు బాధ్యతగా సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని వారాంతపు సంతలో ప్రజలకు మద్యపానం, ధూమపానం, గంజాయి వంటి మత్తు పదార్థాలు తాగువద్దని, ఆరోగ్యానికి హానికరం అంటూ వివరించారు. మద్యం వద్దు.. ఆరోగ్యం ముద్దు..అంటూ కరపత్రాలు పంచి పెడుతూ అవగాహన కల్పించారు. మత్తుకు బానిసై యువత జీవితాలను ఆగం చేసుకోవద్దని, అలవాట్లు అదుపులో ఉంటేనే జీవితం అదుపులో ఉంటుందని పేర్కొన్నారు. తన స్నేహితుడు మద్యానికి బానిసై ఓ అనారోగ్యంతో మరణించాడని దీంతో మనస్థాపానికి గురై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇలాంటి దుస్థితి ఇంకెవరికి రావద్దని సదుద్దేశంతో ప్రతిరోజు విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్తు బారిన పడి, సమాజంలో యువత డ్రగ్స్ గంజాయి మద్యానికి బానిసలుగా మారి సంఘ విద్రోహ శక్తులుగా తయారవుతూ తమ తల్లి తండ్రులను బాధపెడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన చేస్తున్న ప్రచారం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేదాకా పోరాటం ఆగదు...

రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాల పెంపుకై వెంటనే చర్యలు తీసుకోవాలి...



యైటింక్లైయిన్ కాలనీ :
కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేదాకా పోరాటం ఆగదని, వెంటనే కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాల పెంపుపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఉల్లి మొగిలి, టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకలరమేష్, ఐఎఫ్ టీ యూ రాష్ట్ర అధ్యక్షులు కెవిశ్వనాథ్, టీసీకేఎస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఏఐఎఫ్ టీ యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో యైటింక్లైయిన్ కాలనీ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుందని, కోల్ ఇండియా ఒప్పందాలను సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తుందని ఆరోపించారు. గతంలో సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదని ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. దానిలో భాగంగా ఈ నెల 30వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష మహా ధర్నా చేపట్టాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. మే డే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ నెల 30న జరిగే నిరసన దీక్ష మహా ధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అర్జీ-2 పర్సనల్ ఆఫీసర్ అనిల్ కుమార్ కు వేతనాలు పెంచాలని వినతిపత్రం అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ముష్కి రామస్వామి, దాముక లచ్చన్న, రవి నాని పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల అడగడానికి వస్తే నిలదీయండి...

రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు... మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..



గోదావరిఖని:
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసి అడగాలని రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఈ సందర్బంగా సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజే కేసీఆర్ అన్నారని తెలిపారు. అలాగే ఈ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో చర్చలు జరపాలని పిలుపునిచ్చారు.

## హత్య కేసులో నిందితుడి ఆత్మహత్య...



మంథని రూరల్ మంథని మండలం లక్కేపూర్ శివారులో మాసు రమాదేవి (36)లు అనే వివాహిత హత్యకు గురికా వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను పరిశీలించారు. అయితే ఈ హత్యకు లక్కేపూర్ గ్రామానికి చెందిన పండుగు మొగిలిపై అనుమానం ఉందని మృతురాలి భర్త మాసు సత్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే దీనిపై పోలీసులు విచారణ జరుగుతున్న సమయంలో నిందితుడైన పండుగ మొగిలి బసంత్ నగర్ ఎయిర్ పోర్టు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. ఘటన సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# అస్పత్రి తనిఖీకి వచ్చిన డీఎంఅండ్ హెచ్ఓ పట్ల ప్రవర్తించిన తీరు దుర్మార్గం..

- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు హాస్పిటల్స్ పై చర్యలు చేపట్టండి...
- న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వేముల అశోక్



గోదావరిఖనిటౌన్ :
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని స్వతంత్రచౌక్ లోని శ్రీ మమత హాస్పిటల్ కు తనిఖీ చేయడానికి వచ్చిన పెద్దపల్లి డీఎంఅండ్ హెచ్ఓ పట్ల హాస్పిటల్ యాజమాన్యం, ఐఎంఏ సభ్యులు రాజకీయ నాయకులు ప్రవర్తించిన తీరు దుర్మార్గం అని మీ ప్రవర్తన పట్ల సమాజానికి ప్రజలకు ఏమి సంకేతాలు ఇస్తున్నారని న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వేముల అశోక్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డీఎంఅండ్ హెచ్ఓ గోదావరిఖని పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ను సందర్శించి పర్యవేక్షణ చేస్తూ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులరేషన్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హాస్పిటల్స్,ల్యాబ్స్, స్కానింగ్ సెంటర్స్, ఏ విధమైన పర్మిషన్స్ లేకుండా నిబంధలను నియమాలను పాటించకుండా నిర్వహిస్తునన్న యాజమాన్యాల మీద ఉక్కు పాదం మోపడం చాలా సంతోషకర విషయం అన్నారు.అయితే వైద్యాధికారి తనిఖీ కోసం వచ్చిన సమయంలో ఇలాంటి అక్రమ అనుమతులు లేని స్కానింగ్ మిషన్లు పెట్టి అక్రమ మార్గాలలో డబ్బు సంపాదిస్తున్న కొంత మంది హాస్పిటల్ యాజ మాన్యం సహకరించకుండా రాజకీయ నాయకు లతో కలసి నాన రభస చేయడం దుర్మార్గం దుష్ట చర్య ఇది వారి విజ్ఞతకే వదిలేద్దాం అని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గోదావరిఖని పట్టణంలో చాలా హాస్పిటల్ కి ఏ విధమైన డీఎంఅండ్ హెచ్ఓ నియమ నిబంధనలకు లోబడి అనుమతులు లేవని మరియు హాస్పిటల్లో %ూు% థియేటర్ కానీ ఓపీ ఛాంబర్స్ కానీ మరుగుదొడ్లు, బాత్రూంలు, వాటర్ సౌకర్యం, వార్డులు, ఐసీయూ, పార్కింగ్ స్థలం, ఫైర్ సేఫ్టీ, వెంటిలేషన్, ముఖ్యంగా లిఫ్ట్ లేకుండా ర్యాంపు లేకుండా మెట్ల పై నుండి పేషెంట్ ని ఒక ఫ్లోర్ నుండి ఒక ఫ్లోర్ కి షిఫ్ట్ చేయడానికి అనువుగా లేని అతి డేంజరస్ హాస్పిటల్స్ నియమ నిబంధనలకు హాస్పిటల్ పనికొచ్చే వాతావరణం ఆవరణలో లేనివి ఎన్నో ఉన్నాయని అన్నారు. డీఎంఅండ్ హెచ్ఓ ప్రతి హాస్పిటల్ సందర్శించి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అలాగే నిబంధనలకు అనుగుణంగా లేని నిబంధనలను పాటించని హాస్పిటల్స్ పై చట్టపరమైన చర్యలు చేపట్టి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ హాస్పిటల్ చేస్తున్న సమయంలో ఒక వీడియో గ్రాఫర్ ను పెట్టి ప్రతిదీ వీడియో రికార్డు చేయించాలని ఇలాంటి నిజాయితీగా పని చేసే డీఎంఅండ్ హెచ్ఓ కు ఒత్తిళ్లు లేకుండా విధులను నిజాయితీగా నిర్వహించాలని ఆయన కోరారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్...

### నిషేధిత గంజాయి పై ఉక్కుపాదం...
### గోదావరిఖని ఏసిపి మడత రమేష్



గోదావరిఖని
ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపి మడత రమేష్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని రాజేందర్ నగర వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు కిలోల గంజాయి తరలింపుకు సిద్ధంగా ఉన్నారనే పక్క సమాచారం మేరకు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని చింతూరు మండల కేంద్రం చెందిన సవలం మల్లేష్ జగిత్యాల జిల్లా గుడిసెలపేట చెందిన అలక సందీప్, మద్దెల హరీష్ లు ద్విచక్ర వాహనంపై రెండు కిలోల గంజాయిని ఓపెన్ ప్లాట్స్ వద్ద తరలించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పక్క సమాచారంతో ఎస్సై కొట్టే ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి ముగ్గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు కిలోల గంజాయి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. అలాగే తమ తల్లిదండ్రులు పిల్లలను గంజాయికి మత్తుకు బానిస కాకుండా చూసుకునే బాధ్యత వారి కుటుంబ సభ్యులపై ఉందని ఏసీపి రమేష్ అన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో నిషేధిత గంజాయి పై ఉక్కు పాదం మోపడం జరుగుతోందని ఎప్పటికప్పుడు బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో నిఘా పెట్టి అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎసిపి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి అమ్మితే తమకు సమాచారం ఇస్తే తమ పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏఎస్సై బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## న్యాయమూర్తి స్వాతి గౌడ్ కు ఘనంగా వీడ్కోలు సన్మానం



మంథని రూరల్ : మంథని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడిషనల్ సివిల్ జడ్జి మూల స్వాతి గౌడ్ వీడ్కోలు సమావేశంలో ఘనంగా సన్మానించి ఎా వ ు ం ట ో న ు బహుకరించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సివిల్ జడ్జి భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె వి ఎల్ ఎల్ ఎన్ హరిబాబు, జనరల్ సెక్రెటరీ ఎం సయేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కె.రగోత్తం రెడ్డి, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.చంద్రశేఖర్ సరెండర్...

రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్...




గోదావరిఖని : రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ డి. చంద్రశేఖర్ ను సరెండర్ చేస్తున్నట్లు రామగుం డం జనరల్ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 26న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ రామగుండం ఆసుపత్రి పరిశీలన సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఎం.ఐ.సి.యూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం ఆసుపత్రిలో రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.రోగులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదుల ఉన్నాయని, ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ ను సరెండర్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ బి.చం ద్రశేఖర్ ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెం డర్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తేనేటి విందుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



మంథని రూరల్ తెలంగాణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమీల్ అహ్మద్ నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన తేనేటి విందుకు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, గౌరవ అధ్యక్షుడు వొల్లాల సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రచారం కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాసు మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు, మైనారిటీ పెద్దలు ఖాజా మొహియుద్దీన్, సర్దార్ ఖాన్, ఎండి . వసియుద్దీన్,ఎండీ వలి ఉన్నారు. మంథని మండల మైనార్టీ అధ్యక్షులు అలీమ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఎజాజ్, మహబూబ్, హనీఫ్, ఎండీ ముజీబ్, ఎండీ ఖాజా, ఆఫ్రోజ్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.%Sent you payment via UPI using super.money. Let me know when you get it https://link.super.money/t8aUWfJLyMb

# ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

## పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం

## భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి



భద్రాచలం,ఏప్రిల్28 ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం – 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ–ని ఏర్పాటు– చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ– గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్, తెలుపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డిఒ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు. పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టు–కుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.

# హత్యకు దారి తీసిన వివాహేతర సంబంధం...

**పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ లో యువకుడి పట్టపగలే దారుణ హత్య...**



పెద్దపల్లి (

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పట్టపగలు అందరు చూస్తుండగానే జరిగిన హత్య సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పోలం కుమార్ అనే యువకుడు ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ భార్యతో వివాహేతర సంబంధం కొనసాగించడంతో ఆగ్రహానికి గురైన సంతోష్ కత్తితో కుమార్ మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. అయితే తన భార్య ఎదుటే కత్తితో పొడిచి హత్యకు పాల్పడం సంచలనం రేపింది. ఈ ఘటనపై పెద్దపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసిన కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు కృతజ్ఞతలు.




మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్...

మంథనిరూరల్ : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ భారీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన మంథని నియోజకవర్గంలోని రామగిరి, ముత్తారం, మల్హర్, కాటారం, మహ ముత్తారం, మహాదేవపూర్, కమాన్ పూర్, పులిమేల మండలాల నాయకులకు కార్యకర్తలకు వ్యవసాయ కూలీలకు ఆటో డ్రైవర్లకు అభిమానులకు అన్ని వర్గాల వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి రజతోత్సవ సభకు భారీగా తరలి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రజతోత్సవ సభలో మాట్లాడిన తీరు ప్రజల్లో కార్యకర్తల్లో నాయకుల్లో ఎంతో ఉత్సాహం నింపింది అన్నారు.

# ఆదివాసీలను అంతమొందించాలనే నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి.

- కర్రెగుట్టలో ఏకపక్షంగా జరుగుతున్న దాడులను నిలిపివేయాలి....
- ఐఎఫ్ టీ యూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ...




పెద్దపల్లి

కర్రెగుట్టలో నివసిస్తున్న ఆదివాసీలను అంతమొందించాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఐఎఫ్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని కర్రెగుట్టలో చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఐ ఎఫ్ టి యు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. కర్రెగుట్ట ప్రాంతంలో భారీగా కేంద్ర పోలీస్ బలగాలు మోహరించి మావోయిస్టులు ఉన్నారనే సమాచారం మేరకు పదివేల మంది పోలీస్ బలగాలతో కూడిన ఆపరేషన్ చేయడం ఏకపక్ష కాల్పులు జరపడం పట్ల ఆయన ఖండించారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలి....

జ్యోతినగర్(గోదావరిఖని :

విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని డీఈవో మాధవి అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... డిగ్రీ చదువుకున్న అభ్యర్థులను ఆయా పరిధి గ్రామాల్లో ఉన్న వారిని వాలంటీర్లుగా ఎంపిక చేసుకోవాలన్నారు. పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరంపై వాలంటర్లు జిల్లా రిసోర్స్ పర్సన్లు ఇటువంటి గ్యాప్ లేకుండా శిక్షణ శిబిరాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల విద్యాధికారి ఘట్టం చంద్రయ్య. అంతర్గం పాలకుర్తి మండలాల ఎంఈవోలు ఏకాంబరం విమల తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విధానాలు ఎండగట్టేలా ప్రజల్లోకి


అమరావతి,ఏప్రిల్28 పార్టీ ఆలోచనలు, విధానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రత్యర్థులకు దీటుగా ఎలా తీసుకెళ్లాలనే అంశాలను అర్థం చేసుకుని ముందుకెళ్లాలని వైసిపి కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధికార ప్రతినిధులతో సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన కార్యదర్శులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పూడి శ్రీహరి పాల్గొన్నారు. మీడియా ద్వారా ప్రజలను భ్రమల్లో పెట్టి బలమైన అత్యంత శక్తిమంతమైన
దురాలోచన చేయగలిగే ప్రత్యర్థిని ఎదుర్కొంటున్నామని సజ్జల తెలిపారు. ప్రతి అంశంపై అవగాహన పెంచుకుంటే స్మార్ట్‌ఫోన్ సాయంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లొచ్చని తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధులుగా అవగాహన అవసరమని, చంద్రబాబు ఏమి చేసినా చారిత్రక అవసరం అన్నట్లు–మీడియాతో ప్రచారం చేస్తున్నారని, ఎక్కువగా ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు పెట్టు–కుని ఫేక్ ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. వక్ఫ్ బిల్లును వైసిపి వ్యతిరేకించిందని, దాన్ని కూడా తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. అనేక స్కాములు చేస్తూ ఆధారాలు ఉన్నా వాటిని బయటకు రానీయకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టులు వచ్చినా రాకపోయినా అడ్వాన్సులు పేరిట దోచుకుంటున్నారని ఆరోపించారు. అపోహలు, అనుమానాలతో వైసిపికి దూరమైన వారిని దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పేరుతో చంద్రబాబు ఆడుతున్న వికృత క్రీడను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని వైసిపి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి అన్నారు. ప్రజా తీర్పుతో గెలిచిన వారిని పార్టీ ఫిరాయించేలా చేసి పదవులు దక్కించుకుంటే వాటికి విలువ ఉంటు–ందా? అని ప్రశ్నించారు. కుప్పంలో బలం లేకపోయినా టిడిపి గెలిచిందంటే అంతకంటే అన్యాయం మరొకటి లేదని అన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రంలో దోపిడిని అరికట్టాలి....

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా...**

మంచిర్యాలజిల్లా (ఆకాంక్ష న్యూస్) : ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టా లని డిమాండ్ చేస్తూ తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా దుస్తురాబాద్ మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో రైస్ మిల్లర్లు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు ఎటువంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడిని అరికట్టే విధంగా రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు ఒక్కొక్కరికి మూడు కిలోల చొప్పున ఇవ్వాలని రైస్ మిల్లర్లు డిమాండ్ చేస్తున్నారని దీనిని రైతులు ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతులు నష్టపోకుండా చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ ను సన్మానించిన టీజీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనర్...



నాగకర్నూల్ అచ్చంపేట హైద రాబాద్ మార్గమధ్యలో ఈనెల 26వ తేదీన ఓ ప్రయాణికుడు బస్సులో తన బ్యాగును మరిచి పోయినట్లు టీజీఎస్ ఆర్టీసీ కండక్టర్ వెంకటేశ్వర్లు గుర్తించారు. వెంటనే బ్యాగు ను ఎంబిబిఎస్ లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో డీఎంకు అప్పగించారు. అయితే ఆ బ్యాగులో 14 తులాల బంగారు ఆభరణాలు 10 తులాల వెండి, రూ. 14.800 నగదు సుమారు 13 లక్షల విలువైన బ్యాగును తిరిగి ప్రయాణికుడి అనిల్ కుమార్ కి కండక్టర్ వెంకటేశ్వర్లు అందించారు. ఈ సందర్భంగా అచ్చంపేట డిపోకు చెందిన కండక్టర్ వెంకటేశ్వర్లు నిజాయితీని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాదులోని బస్సు భవన్ లో సోమవారం ఉన్నతాధికారులతో కలిసి ఎండి సజ్జనర్ కండక్టర్ వెంకటేశ్వర్లు సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

# రేవంత్‌కు కెసిఆర్ అండదండలు


## ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం

## బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్28 :రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని
ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటే నని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం





కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేక పోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్ లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు... గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపి ఆ తరవాత వాళ్ళను చంపింది నిజం కాదా... ఆ ప్రభుత్వంలో మీరు కూడా భాగస్వాములే కదా? తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటు-న్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అసహ్యించుకుంటారు తప్ప మిమ్మల్ని అక్కున చేర్చుకోరు. బీర్ఎస్ మోడల్ అంటే దుర్మార్గం, కుటుంబ పాలన, విధ్వంసం, అరాచకం. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పి పోతల పథకం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# పహల్గాం దాడిపై అనుచిత పోస్ట్

## భోజ్‌పురి గాయనిపై కేసు నమోదు



లక్నో,ఏప్రిల్28:ప్రపంచ నేతలు, ప్రపంచ పౌరులు పహల్గాం దాడిని నిర్దందంగా ఖండిస్తుంటే, భోజ్‌పురి గాయని..నేహా సింగ్ రాథోడ్ మాత్రం భద్రతా వైఫలంయం అంటూ పోస్ట్ చేసింది. 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఇటీ-వలి పహల్గామ్ ఉగ్రవాద దాడి, ప్రభుత్వం, నిఘా, భద్రతా వైఫల్యం అని పేర్కొంటూ పోస్టులు పెట్టింది. దేశానికి తమ వంతు అండగా ఉండాల్సి భారత పౌరురాలు, గాయని అయి ఉండీ కూడా ఏ మాత్రం సిగ్గులేకుండా నిస్సిగ్గుగా మోడీ ప్రభుత్వంపై రాజకీయం చేస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పహల్గాం దాడి పేరుతో ప్రధాని మోడీ ఇప్పుడు బీహార్‌లో ఓట్లు- అడుగుతారని ఆమె చేసిన వీడియోను పాకిస్తాన్ జర్నలిస్టుల బృందం నిర్వహిస్తున్న హ్యాండిల్ తిరిగి పోస్ట్ చేయడంతో లక్నోలోని హజ్రత్‌గంజ్‌లో నేహాపై కేసు నమోదైంది. ఈ గాయని గతంలో కూడా ఇలాంటి సోషల్ మీడియా తప్పుడు మాటలు, తప్పుడు పోస్టులు చేసి వివాదాల్లో చిక్కుకుంది. అయినా ఈమెకు తెలిసిరాక, మళ్లీ దేశం మీద తెగబడింది.

# తిరుపతి జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

## ఘటనా స్థలంలో ఐదుగురు దుర్మరణం

తిరుపతి,ఏప్రిల్28ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కం-టైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు.. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

# అదృష్టం బజారు వస్తువు కాదు!

తిరుమల,ఏప్రిల్28 ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళాలి. ముందుకు పయనించాలి. అభ్యుదయం వైపు సాగిపోవాలి. ప్రగతిశీలమైన ఆలోచనలు చేయాలి. ధీర చిత్తులై విజయపథాన పురోగమించాలి' అని అధర్వవేదం మనకు దిశానిర్దేశర చేస్తోంది. దిగులుపడుతూ కూర్చుంటే లాభంలేదు. ఎవరిని వారు నిందించుకుని ఉపయోగం లేదు. అదృష్ట భాగ్యమనేది విపణిలో లభించే వస్తువు కాదు. మనకున్న వనరులతో, మన శక్తియుక్తుల్ని వినియోగించి దక్కించుకునేవారే జీవితంలో విజేతలవుతారు. ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఇప్పుడిలా అనుభవిస్తున్నాను- అని భావిస్తూ నిష్క్యాపర్వతని అవలంబిస్తే ఫలితం శూన్యం. ఏ పని చేపట్టినా, ముందుగా తార్కిక విశ్లేషణ అవసరం. గతం, వర్తమానం, భవిష్యత్తు అంశాల ప్రాతిపదికన జీవన వ్యవహారాల్ని తీర్చిదిద్దుకోవాలి. గతానుభవాలు నేపథ్యంగా వర్తమాన వ్యవహార శైలిని మలచుకోవాలి. అప్పుడు భవిష్యత్తు ఆశామయంగా, ఆనంద యుతంగా భాసిల్లుతుంది. ఈ క్రమానుగత ప్రణాళికనే 'విజయ దర్శనం'గా శ్రీరాముడితో వసిష్ఠుడు పేర్కొన్నాడు.


## లాభాల్లోకి వచ్చిన దేశీయ స్టాక్ మార్కెట్లు




న్యూఢిల్లీ,ఏప్రిల్28 దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. గత సెషన్‌లో సూచీలు పహల్గాంలో ఉగ్రవాదుల దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తల కారణంగా మార్కెట్లు- పతనమయ్యాయి. అయితే, వారంలో తొలిరోజైన సోమవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. విదేశీ పెట్టు-బడులు కొనసాగడం.. బ్లూ చిప్ స్టాక్స్ రాణించడంతో మార్కెట్లు- లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ సెన్సెక్స్ 79,343.63 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ వెనక్కి తగ్గకుండా వరుస సెషన్లలో లాభాల్లో ట్రేడయ్యింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 80,321.88 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 1,005.84 పాయింట్ల లాభంతో 80,218.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 272.90 పాయింట్లు- పెరిగి.. 24,312.25 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,877 షేర్లు లాభపడ్డాయి. మరో 1,961 షేర్లు పతనయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ -టె-క్నాలజీస్, ఎటర్నల్, అల్ట్రా-టె-క్ సిమెంట్, హెచ్‌యూఎల్ నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది. ఐటీ- మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి 3శాతం పెరిగాయి

# ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా: నిమ్మల





ఏలూరు,ఏప్రిల్28:ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు- అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

# తిరుపతి జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

తిరుపతి,ఏప్రిల్28 ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కం-టైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు.. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

# టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

హైదరాబాద్,ఏప్రిల్28: పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు.
గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

# పహల్గాం దాడి నేపథ్యంలో కాంగ్రెస్ మార్గదర్శకాలు

## పార్టీ లైన్ దాటి మాట్లాడ వద్దని నేతలకు సూచన

న్యూఢిల్లీ,ఏప్రిల్28 పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు అధిష్టానం స్పష్టంగా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు- ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు- చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టు-బడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్దతో కట్టు-బడి ఉండాలని నాయకులను ఆదేశించింది.ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. పాకిస్తాన్‌తో యుద్ధం అవసరం లేదని, దీనికి బదులుగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కోరారు. ఈ వాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో ఆయన స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper



## సంపాదకీయం

### పన్నుల విధానంతో

# ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఐ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రబుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు

విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యలు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు...పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు.

# ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కెసిఆర్

## తెలంగాణకు ఏం చేశారో చెప్పలేని స్థితి- బిఆర్ఎస్ మరితం పతనం ఖాయమన్న బండి

హైదరాబాద్,ఏప్రిల్28 బిఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారం÷-లోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కెసిఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయ ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శిం´డానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమా`శాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయ పడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను



అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు.

దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్- తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవు తున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా.. తెలంగాణలో తదుపరి భాజపాదే అధికారమని స్పష్టం చేశారు.

మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆయా గ్రామాలు అభివృద్ధి చెందాయని, అవార్డులు పొందాయని గుర్తు చేశారు. లక్షల కోట్ల అప్పులున్న తెలంగాణ ధనిక రాష్ట్రమా. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కేసీఆర్ కుటుంబం సంపా దించుకుందని బండి సంజయ్ విమర్శించారు.

# ధాన్య కొనుగోళ్లు చేపట్టండి

### కొనుగోలు కేంద్రాల్లో పేరుకుంటున్న ధాన్యం

నిజామాబాద్,ఏప్రిల్28 సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరగక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి రైతులు తమ ధాన్యంతో పడిగాపులు కాస్తున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అకాల వర్శాలు వారిని ఆందోళనకు గురిచేస్తోంది. లారీ కాంట్రాక్టర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో అన్నదాతలు పండించిన బంగారం కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయింది. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ధాన్యం రాశులు కళ్లెదుటే క్షీణిస్తుంటే రైతుల గుండెలు మాత్రం ఆందోళనతో కొట్టుకుంటున్నాయి. దీనికి కారణం లారీల కొరత.. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలతో నిండిపోయాయి. ధాన్యం తరలింపునకు వినియోగించాల్సిన లారీలను నల్ల మట్టి, ఇసుక వంటి ఇతర వ్యాపారాలకు మళ్లిస్తుం డటంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాన్ని, నష్టాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడు తున్నారు. ఒక్కో గింజను కంటికి రెప్పలా కాపాడుకుం టూ, ఎన్నో కష్టనష్టాలకోర్చి పండించిన పంటను అమ్ము కునేందుకు రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతం.




సమయానికి ధాన్యం తరలింపు జరగకపోవడంతో నాణ్యత తగ్గిపోతోంది. మరోవైపు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులు వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసింది బాగానే ఉంది. కానీ, ధాన్యం తరలింపునకు సరైన వ్యవస్థ లేకపోతే ఈ కేంద్రాలు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయి..? లారీ కాంట్రాక్టర్ల స్వార్థపూరిత చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే, రైతుల కష్టాలు ఇలాగే కొనసాగుతాయి. ఇప్పటి-కై-నా అధికారులు స్పందించి, తక్షణమే లారీలను అందుబాటు-లోకి తెచ్చి ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటు-న్నారు. లేదంటే, పండించిన పంట కళ్లెదుటే మట్టిపాలై, వారి జీవితాలు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఉంది.

# పెట్రోల్‌పై ఎక్సైజ్, వ్యాట్ ధరలు

### వాటిని తగ్గిస్తే కొంతమేరకుమేలు
### అప్పుడే సామాన్యులకు ఊరట

న్యూఢిల్లీ,ఏప్రిల్28 దేశంలో పెరుగుతున్న దరల కారణంగా పెట్రో ధరలను కంట్రోల్ చేస్తే..ఇతరత్రా రవణా ఛార్జీలు తగ్గుతాయి. ఆ మేరకు సరుకులపైనా ధరలు తగ్గుతాయి. ఈ తరహా ఆలోచన చేయడం లేదు. గత ఐదారేళ్లుగా పెట్రో ధరలపై ప్రధాని అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నిజానికి చమురు కంపెనీలు గనుక ఈ విధంగా ధరలను పెంచిన్నటైతే, అది అక్కడితో ఆగిపోదు. మొత్తం ఆర్థిక వ్యవస్థలో అనేక వస్తువుల ధరలు దాని ఫలితంగా పెరుగుతాయి. కాంగ్రెస్ హయాంలో పెట్రో ధరలపై విరుచుకు పడ్డ మోడీ ఇప్పుడా విషయం మరచిపోయినట్లు ఉన్నారు. ధరల పెరుగుదాల, జిఎస్టీపైనా గుజరాత్ సిఎంగా విమర్శలు గుప్పించిన విషయం ప్రజలు ఇంకా మరచి పోలేదు. నిజానికి కేంద్రంపెట్రోల్‌పై ముందుగా ఎక్సైజ్ డ్యూటీ తగ్గించివుంటే బాగుండేది. ఆ తర్వాత వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలకు చెప్పివుంటే మోడీ నిజాయితీగా ఉన్నాడని అనుకునే వారం. మోడీ అధికారంలోకి వచ్చాక లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.18 కిపైగా పెంచారని కాంగ్రెస్ నేతలు పదేపదే చెబుతూనే వచ్చారు. యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్‌పై రూ.9.84 ఎక్సైజ్ డ్యూటీ ఉండగా.. మోడీ దాన్ని రూ.27.90కు, లీటర్ డీజిల్‌పై రూ.3.56గా ఉన్న సుంకాన్ని రూ.21 80కు పెంచారు. వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలను కోరే ముందు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి చిత్తశుద్ది చాటుకుంటే బాగుండేది. ఇదిలా ఉంటే సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో లక్షల కోట్లు ఆదాయం వస్తున్న విషయాన్ని ప్రధాని ప్రజలకు చెప్పడం లేదు. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి రూ.26 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని ప్రధాని ఎక్కడా ప్రస్తావించడంలేదు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాల వాటాను సకాలంలో చెల్లించడం లేదు. కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని..ఆ తర్వాత రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలి. అప్పుడే పెట్రో ధరలు తగ్గి రవాణా ఛార్జీలు తగ్గుతాయి.

దీంతో సరకు రావాణా భారం కూడా తగ్గుతుంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, అక్కడి ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను వ్యాట్ తగ్గించకపోవడమే ఇందుకు కారణమని బిజెపి నేతలు నీతులు వల్లిస్తున్నారు. ఓ రకంగా పెట్రో ధరలపై రాష్ట్రాలను అప్రతిష్టపాలు చేయాలన్న ఆలోచన తప్ప నిర్మాణాత్మక ఆలోచన మాత్రం చేయడం లేదు. సామాన్య ప్రజలకు ఊరట కలిగించడానికి, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ,వ్యాట్ తగ్గించాల్సిందే. అప్పుడు ప్రభుత్వం కూడా తన వ్యయాన్ని ఆ మేరకు పెంచవలసి వుంటుంది. ఆ



విధంగా అదనపు వ్యయం చేయాలంటే అందుకోసం ప్రభుత్వం తన ఆదాయాన్నీ పెంచుకోవాలి, అందుకు ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల మీద తనకు వచ్చే పన్ను ఆదాయాన్ని పెంచు కోవాలి. ప్రభుత్వం మాదిరిగానే పెట్రో ఉత్పత్తులను వినియో గించే ప్రతీ సంస్థా ఆర్‌టిసి, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లువంటివి కూడా తమ సేవల రేట్లు పెంచవలసి వుంటుంది. ఇదంతా కలిసి ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయి. ఇంతటితోనే ఇది ఆగదని, రాబోయే రోజుల్లో ఇదే విధమైన వడ్డింపులు మరిన్ని రానున్నా యని నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అటు కంపెనీలూ చమురు పెరుగుదల భారాన్ని భరించడానికి సిద్ధంగా లేవు.

ఇటు ప్రభుత్వమూ పెరిగే ధరల ద్వారా తనకు లభించే అదనపు ఆదాయాన్ని వదులు కోడానికి సిద్ధంగా లేదు. భారమంతా వినియోగదారులపైనే పడేయడం ద్వారాచేతులు దులుపుకోవాలన్న ధోరణిలో పాలకులు ఉన్నారు.

# గాయపడిన వేముల కన్వీనర్ బ్రహ్మయ్య ను పరామర్శించిన

## జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి.



వేంపల్లె: ఏప్రిల్ 28
ఇటీవల జారి కింద పడిన ప్రమాదంలో గాయపడిన వేముల మండలం టీడీపీ కన్వీనర్ చిట్టిబోయిన బ్రహ్మయ్య ను జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ ల సంఘం అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు బోగ్గుల భాస్కర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. కాలు జారి కింద పడిన ప్రమాదంలో కుడికాలు పాదం వద్ద నరం తెగడంతో కడప హాస్పిటల్ లో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వేలూరు స్విమ్స్ ఆసుపత్రిలో రెండు నెలలు చికిత్స పొందారు. అనంతరం తన స్వగ్రామం అయిన కొత్త పల్లె కు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న సింగారెడ్డి జయరామిరెడ్డి, బొగ్గుల భాస్కర్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని వారు సూచించారు. తొందరగా కోలుకొని తిరిగి మీ సేవలు టిడిపి పార్టీకి అందించాలని వారు తెలిపారు. కన్వీనర్ బ్రహ్మయ్య ను పరామర్శించిన వారిలో వేంపల్లె టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, మహేష్, వేమనరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయండి

## - బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు



వేంపల్లె: ఏప్రిల్ 28
క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు. సోమవారం విజయవాడలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, కార్యదర్శి అరకట వేముల హరి నారాయణ లు ఎమ్మెల్సీని సత్కరించారు. దేశ ప్రయోజనాలను, వికసిత భారత్ ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ సూచించారన్నారు. ఏపి రాజధాని అమరావతి అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేసినట్లు వారన్నారు. అలాగే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సోదరులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని, ఈ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహి చాలని ఎమ్మెల్సీ తెలిపారన్నారు.

# క్రీడలతో తమ గుర్తింపు సాధించాలి

## - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి



వేంపల్లె: ఏప్రిల్ 28
క్రీడలతో యువత తమ గుర్తింపు సాధించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నాగిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో వేంపల్లె ప్రీమియర్ లీగ్- 4 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని, దీంతో మానసిక ఒత్తిడి, క్రమశిక్షణ, అంకిత భావం పెరుగుతాయని చెప్పారు. అలాగే క్రీడలతో తమ ప్రతిభను చూపాలని కోరారు. ఈ ప్రీమియర్ లీగ్ పోటీల్లో పది జట్లు పాల్గొనేందుకు వచ్చాయి. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ ప్రైజ్ మనీ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, నాయకులు వేమాకుమార్, మహమ్మద్, మడక శ్రీను, పీరా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లో శాంతి భద్రతలు అధ్వాన్నం

- బిసిఎం గారూ! అమరావతి
- భజన తగ్గించుకొని శాంతి భద్రతల పై దృష్టి పెట్టండి
- బిడాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె : ఏప్రిల్ 28
రాష్ట్రం లో శాంతి భద్రతలు అధ్వాన్నం గా తయారయ్యాయని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకు పడ్డారు .సోమవారం వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో శాంతి భద్రతలు నానాటికీ తీసికట్టు నాగం భట్లు అన్నట్లు తయారయ్యాయన్నారు.
ఆడవాళ్ళకు, మగ వాళ్లకు, హిజ్రాలకు ఎవ్వరికీ రక్షణ లేదు. వేట కొడవళ్ళు వీరవిహారం చేస్తున్నాయ్.
మద్యం, డ్రగ్స్, గంజాయి,జూదం,బెట్టింగులు విచ్చలవిడిగా సాగుచున్నాయ్.నిన్న ఆదివారం పట్టపగలు కర్నూల్ జిల్లా, ఆలూరు అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త,మాజీ జెడ్ పి టి సి సభ్యులు చిప్పగిరీ లక్ష్మి నారాయణను టిప్పర్ తో ఢీ కొట్టి వేట కొడవళ్ళతో నరికి చంపారు.
ఏప్రిల్ 22 న ప్రకాశం జిల్లా,నాగులుప్పలపాడు మండలం,అమ్మనబ్రోలు కు చెందిన టిడిపి నేత వీరయ్య చౌదరిని ప్రత్యర్థులు చంపారు.
11-3-2025 న విజయనగరం జిల్లా లో దేవి అనే ఒక %బా×% ని ఒక యువకుడు మద్యం మత్తులో జుట్టు పట్టుకొని లాగాడు.8-2-2025 న ప్రకాశం జిల్లా దొనకొండ మండలం,ఇండ్ల చెరువు గ్రామం లో మద్యం మత్తులో మరియ దాస్ తన తండ్రి యేసును రంపం తో కోసి చంపాడు.24-1-2025 న ఆలూరు మండలం,అరికెర గ్రామం లో ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను కండ్లల్లో కారం చల్లి వేట కొడవళ్ళతో నరికి చంపారు.6-1-2025 న పులివెందుల నియోజకవర్గం, తోండూర్ మండలం, తుమ్మల పల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డి మద్యం మత్తులో భార్య శ్రీలక్ష్మిని ,కుమార్తె గంగోత్రిని నరికి చంపాడు.
ఇలా చెప్పుకుంటూ పోతే కొండవీటి చాంతాడు అవుతుంది.నేర చరిత్ర గల ఎమ్మెల్యే లలో ఆంధ్ర ప్రదేశ్ నెంబర్ 1 స్థానం లో ఉంది.79 శాతం మంది %మీూా% లకు నేర చరిత్ర ఉంది.పరిస్థితి ఇలా వుంటే అంతా బాగుంది,స్వర్ణాంధ్ర,సంతోష ఆంధ్ర, సంపద ఆంధ్ర అంటూ ముఖ్య మంత్రి డైలాగులు చెబుతున్నారు.ఇప్పటికైనా డైలాగులు మానుకొని, అమరావతి భజన తగ్గించుకొని శాంతి భద్రతల మీద దృష్టి సారించాలని తులసి రెడ్డి సూచించారు.లక్ష్మి నారాయణ ను చంపిన వారిని పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి.

## డిఆర్వో విశ్వేశ్వర నాయుడు





.కడప, ఏప్రిల్ 28 :
ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి.నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు డిప్యూటీ కలెక్టర్ల లతో కలిసి.ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు.ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి,అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లె గ్రామం నుండి షేక్ గఫార్ రహిమాన్.ఇంటి స్థలానికి ప్రాసెసింగ్ సర్టిఫికెట్ కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి అభ్యర్తించారు.కమలాపురం మండలం అప్పాయపల్లె నుండి ఎం. మునీర్ అహ్మద్.సర్వే నెం. 847/ఎ లోని 4.79 ఎకరాల భూమి.రెవెన్యూ ఆన్ లైన్ రికార్డుల్లో.ఇండోమెంట్ భూమిగా చూపిస్తోందని, రికార్డులను సవరించి న్యాయం చేయాలని డిఆర్వోకు నిన్నవించారు.కడప నగరం ప్రకాష్ నగర్ కు చెందిన టి. నారాయణ రెడ్డి.తనకు చెందిన ఇంటి స్థలాన్ని ఇతరులు ఆక్రమించి, అక్రమంగా గేటును కూడా ఏర్పాటు చేశారని అధికారులు కల్పించుకుని న్యాయంచేయాలని.డిఆర్వోకు అభ్యర్తించారు.సికే దిన్నె మండలం మామిళ్లపల్లెకు చెందిన కృష్ణా రెడ్డి.తనకు ఎలాంటి భూమి సంబందిత ఆస్తులు లేవని, కానీ ఆన్లైన్.లొంతనపెరు మీద భూమి ఉన్నట్లు చూపుతోందని,తద్వారా తన కిమారుడికి ప్రభుత్వ ఉపకారవేతనం. అందకుండా పోయిందని.ఆన్ లైన్ లో తనపేరుతో ఉన్న రికార్డు వివరాలను తొలగించాలని కె డబ్ల్యూ.కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు,వెంకటపతి,జెడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పీడి కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.౦

# ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

## జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్




కడప ఏప్రిల్ 28 " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 175 పిటీషన్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి డి ఆర్ ఎస్)కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులనుఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు

# "రాజంపేట బద్వేలు సబ్ జైలుల విజిట్:"








ఏప్రిల్ 28 28-04-2025 వ తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాను సారంగా, డాక్టర్ సి.యామిని,చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ల ప్రాధాన్యతను తెలియజేశారు,జైలు లోపల ఖైదీల హక్కులు,ఉచిత న్యాయ సహాయము,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమును వివరించారు. ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను,ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు,ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు,జైళ్లలో బాల నేరస్తులు ఉంటే గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం మొదలగు అంశాలను వివరించారు.అనంతరం జైలు పరిసరాలను,టాయిలెట్లను,వంట గదిని,వసతి గదులను,పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది.లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.ఏవైనా సమస్యలుంటే రాజంపేట మండల న్యాయ సేవా సమితిని,బద్వేలు మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో కడప ట్రైనీ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎం.ఆశా ప్రియ,రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలుల సూపర్డెంట్ లు,ప్యానల్ న్యాయవాదులు,పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.




# ఇండియన్ మార్కెట్స్ బౌన్స్ బ్యాక్..

ఏప్రిల్ 29(సోమవారం)న దలాల్ స్ట్రీట్‌లో బుల్ ర్యాలీ తిరిగి కనిపించింది.
బెంచ్‌మార్క్ సూచీలు గత రెండు సెషన్‌ల నష్టాలను భర్తీ చేశాయి. ఐటీ మినహా రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా అన్ని రంగాల హెవీవెయిట్ స్టాక్ లలో భారీగా కొనుగోళ్లు జరగడంతో నిఫ్టీ 24,300 పైకి తిరిగి చేరుకుంది.
ఇవాళ భారత దేశీయ సూచీలు వారాన్ని(సోమవారం) సానుకూలంగా ప్రారంభించాయి. మంచి గ్యాప్ అప్ తో మార్కెట్లు మొదలయ్యాయి. అదే ఊపుని తర్వాత కూడా కొనసాగించాయి. ఒక దశలో నిఫ్టీ ఇంట్రాడేలో 24,350ని దాటింది.



# అశ్లీలతకు అడ్డగా మారిన మెటా ఏఐ చాట్ బాట్స్




నియమాన్ని అతిక్రమించి ఏఐ చాట్‌బాట్లో అశ్లీల సంభాషణలు సాగుతున్నాయి. అది కూడా చిన్న పిల్లలతో ఆ చాట్‌బాట్లు అశ్లీలకర సంభాషణలను కొనసాగిస్తున్నాయి. వాల్ స్ట్రీట్ జర్నల్ దర్యాప్తులో ఈ విషయాలు బయటపడ్డాయి. కొద్దిరోజుల క్రితం 14 ఏళ్ల బాలిక జాన్ సినా వాయిస్ ఉన్న ఏఐ చాట్‌బాట్‌తో సంభాషించింది.

అశ్లీలతకు అడ్డగా మారిన మెటా ఏఐ చాట్ బాట్స్

ప్రస్తుతం ఏఐ విప్లవం మొదలైంది. ప్రపంచాన్ని మొత్తం శాసించే దిశగా ఏఐ పరుగులు తీస్తోంది. దాదాపు అన్ని రంగాల్లో ఏఐ తన సత్తా చాటుతోంది. మనకు ఏదైనా సమస్య వచ్చినపుడు ఏఐతో చర్చిస్తే చాలు.. పరిష్కారాలు కూడా చెప్పేస్తుంది. జనం అన్ని విషయాల్లో ఏఐ సాయం తీసుకుంటున్నారు. పెద్ద పెద్ద సోషల్ మీడియా కంపెనీలు యూజర్లను ఆకర్షించడానికి ఏఐకు సంబంధించి కొత్త కొత్త ఫీచర్లను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మెటా కంపెనీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఏఐ బాట్స్ అందుబాటులోకి తెచ్చింది. ఆ బాట్స్ ద్వారా యూజర్లు చాట్, వాయిస్ సంభాషణలు చేసే అవకాశం కల్పిస్తోంది. వాయిస్ సంభాషణల్లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వారి వాయిస్ వాడుతోంది.ప్రస్తుతం ఏఐ చాట్‌బాట్లో జాన్ సినా, క్రిస్టియన్ బెల్, జుడి డెంచ్ వంటి ప్రముఖుల వాయిస్లు అందుబాటులో ఉన్నాయి. సదరు సెలెబ్రిటీలకు కోట్ల రూపాయలు ఇచ్చి మెటా కంపెనీ ఆ వాయిస్‌లను వాడుతోంది. ఆ వాయిస్‌లను అశ్లీల సంభాషణలకు వాడమన్న నియమంతో మెటా వాటిని వినియోగిస్తోంది. అయితే, నియమాన్ని అతిక్రమించి ఏఐ చాట్‌బాట్లో అశ్లీల సంభాషణలు సాగుతున్నాయి. అది కూడా చిన్న పిల్లలతో ఆ చాట్‌బాట్లు అశ్లీలకర సంభాషణలను కొనసాగిస్తున్నాయి. వాల్ స్ట్రీట్ జర్నల్ దర్యాప్తులో ఈ విషయాలు బయటపడ్డాయి.

# యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో కూడా స్టాక్ మార్కెట్ దూకుడు..లాభాలే లాభాలు



భారత స్టాక్ మార్కెట్లు సోమవారం (ఏప్రిల్ 28) ఉదయం నుంచి భారీ లాభాలతో కొనసాగుతున్నాయి. ప్రపంచ ఆర్థిక సంక్షోభం, టారిఫ్‌ల అనిశ్చితి, భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఇంకా క్యూ4 ఫలితాల పరిస్థితుల నేపథ్యంలో కూడా మార్కెట్ పెరుగుతోంది. ఆ విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో కూడా స్టాక్ మార్కెట్ దూకుడు..లాభాలే లాభాలు భారత స్టాక్ మార్కెట్లు(%ర్శీఎ ఝతీ-నెవ్%) సోమవారం (ఏప్రిల్ 28) భారీ లాభాలతో దూసుకెళ్తున్నాయి. ఓ వైపు టారిఫ్‌లకు సంబంధించిన అనిశ్చితి, మరోవైపు భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత, క్యూ4 ఫలితాల పరిస్థితులు ఉన్నా కూడా మార్కెట్ పైపైకి వెళ్తుండటం విశేషం. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు, %దీూజు% సెన్సెక్స్ 786.85 పాయింట్లు పెరిగి 79,914.38 స్థాయిలో ఉండగా, నిఫ్టీ మాత్రం 192.25 పాయింట్లు ఎగబాకి 24,231.60 స్థాయిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 617 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 422 పాయింట్లు పుంజుకుంది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు.
టాప్ 5 స్టాక్స్ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్, %ఎజూ% టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి.

# సన్‌రైజర్స్ రిలాక్సేషన్..

## మాల్దీవుల్లో ఎలా ఎంజాయ్ చేస్తున్నారంటే



సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుస పరాజయాలతో డీలా పడింది. అయితే శుక్రవారం చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించి ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ అవకాశాలు గల్లంతవగా, సన్‌రైజర్స్ అవకాశాలు మాత్రం ఇంకా సజీవంగా ఉన్నాయి.గత సీజన్‌లో అద్భుతంగా రాణించి ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఈ ఏడాది మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది వరుస పరాజయాలతో డీలా పడింది. అయితే శుక్రవారం చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించి ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ అవకాశాలు గల్లంతవగా, సన్‌రైజర్స్ అవకాశాలు మాత్రం ఇంకా సజీవంగా ఉన్నాయి.
టోర్నీ ఒత్తిడిని పక్కన పెట్టి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు సేద తీరేందుకు మాల్దీవులకు వెళ్లారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడాల్సిన తర్వాతి మ్యాచ్‌కు ముందు దాదాపు వారం రోజుల పాటు విశ్రాంతి దొరికింది. దీంతో సన్‌రైజర్స్ టీమ్ మాల్దీవులకు బయల్దేరింది.
అక్కడ రిసార్ట్‌లో ఒక్కొక్కరూ ఒక్కోలా ఎంజాయ్ చేస్తున్నారు. యువ ఆటగాళ్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వాలీబాల్ ఆడుతున్న వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఐపీఎల్‌లో ఇకపై 94 మ్యాచులు..

## బీసీసీఐ సంచలన నిర్ణయం




కాసులు పంట కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను ఘనంగా నిర్వహిస్తూ శభాష్ అనిపించు కుంటోంది భారత క్రికెట్ బోర్డు. ఈ లీగ్‌తో పేరు, ప్రఖ్యాతులతో పాటు దండిగా ఆదాయం సమకూర్చుకుంటోంది. అలాంటి బీసీసీఐ క్యాష్ రిచ్ లీగ్ విషయంలో మరో సంచలన నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ఐపీఎల్ మ్యాచుల సంఖ్యను భారీగా పెంచాలని డిసైడ్ అయిందట. మరి.. ఇకపై ప్రతి సీజన్‌లో ఎన్ని మ్యాచులు ఆడనున్నారు.. బోర్డు తీసుకున్న నిర్ణయాలు ఏంటనేది ఇప్పుడు చూద్దాం..

### ఆ సీజన్ నుంచే..

ఐపీఎల్ మ్యాచులను 74 నుంచి 94కు పెంచాలని భావిస్తోంది బీసీసీఐ. ఈ విషయంపై ఓ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ హింట్ ఇచ్చారు. అయితే ఈ నిర్ణయం అమల్లోకి రావడానికి ఇంకా సమయం పడుతుందన్నారు. ఐపీఎల్-2028 నుంచి ప్రతి సీజన్‌లో 94 మ్యాచులను నిర్వహించే అవకాశాలు ఉన్నాయని అరుణ్ ధుమాల్ రివీల్ చేశారు. మీడియా హక్కులకు సంబంధించి అప్పుడే మార్పులు జరుగుతాయని.. అందుకే మ్యాచుల సంఖ్యను కూడా అప్పటినుంచి పెంచాలని అనుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

### ప్లేయర్లకు కష్టమే..

ఐపీఎల్ మ్యాచుల సంఖ్య పెరగడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే టోర్నీని నెలన్నర పాటు నిర్వహిస్తున్నారు. మ్యాచుల సంఖ్య పెరిగితే షెడ్యూల్ కూడా ఎక్స్‌టెండ్ అవుతుంది. ఎక్కువగా డబుల్ హెడర్స్ పెడతారా.. లేదా.. రోజుల సంఖ్య పెంచి మ్యాచులు నిర్వహిస్తారా అనేది అరుణ్ ధుమాల్ క్లారిటీ ఇవ్వలేదు. అయితే ఎలా చేసినా గానీ మరిన్ని గేమ్స్ ఆడటం వల్ల ప్లేయర్లపై మరింత భారం పడటం ఖాయం. మానసికంగా, శారీరకంగా వాళ్లు అలసిపోతారు. దీని వల్ల వాళ్ల ఇంటర్నేషనల్ కెరీర్ మీదా ప్రభావం పడే చాన్స్ ఉంది. అలాగే మ్యాచుల సంఖ్య పెంచితే ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీపీ)లో మార్పులు జరగక తప్పదు. మరి.. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుందో చూడాలి.

## టాస్ గెలిచిన రాజస్తాన్..




ఈ రోజు జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్తాన్ రాయల్స్ జట్టుతో గుజరాత్ టైటాన్స్ తలపడబోతోంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ గెలిస్తే మళ్లీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్తుంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానానికి చేరింది.
టాస్ గెలిచిన రాజస్తాన్.. మొదటి బ్యాటింగ్ ఎవరిదంటే తాజా ఐపీఎల్ సీజన్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న గుజరాత్ టైటాన్స్ మరో మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఈ రోజు జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్తాన్ రాయల్స్ జట్టుతో గుజరాత్ టైటాన్స్ తలపడబోతోంది ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ గెలిస్తే మళ్లీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్తుంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానానికి చేరింది. అయితే ఒక్కరోజులోనే టాప్ ప్లేస్‌కు తిరిగి చేరుకునే అవకాశం గుజరాత్ ముందుంది.తాజా మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో గుజరాత్ బ్యాటింగ్‌కు సిద్ధమవుతోంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని గుజరాత్ టైటాన్స్ ఇప్పటివరకు 8 మ్యాచ్‌లు ఆడి ఆరు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. మరో రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే గుజరాత్ సునాయాసంగా ప్లే ఆఫ్స్‌కు చేరిపోతుంది.
గుజరాత్ టైటాన్స్‌కు చెందిన సాయి సుదర్శన్ పరుగుల వేటలోనూ, ప్రసిద్ధ్ కృష్ణ వికెట్ల వేటలోనూ దూసుకుపోతున్నారు. మరోవైపు రాజస్తాన్ రాయల్స్ పేలవ ప్రదర్శనతో నిరాశపరుస్తోంది.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# పెళ్లెప్పుడు...త్వరలోనే చేసుకుంటా నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట




టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు.

లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్ళెప్పుడు చేసుకోవాలనుకుంటున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# సమంత శుభం ట్రైలర్ విడుదల




హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్లిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.



# బెల్లంకొండ మూవీ కిష్కింధపురి


బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్-మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్,
అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపించడం థ్రిల్లింగ్ వైబ్‌ని తిసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.

# ఇంతకీ శ్రీలీల ముద్దాడుతున్న ఆ పాప ఎవరు?



ప్రముఖ యువ కథానాయిక శ్రీలీల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్న కొన్ని ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ పసిపాపను ఎత్తుకుని ముద్దాడుతున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలతో పాటు ఆమె పెట్టిన క్యాప్షన్, గతంలో ఆమె చేసిన సేవా కార్యక్రమాల నేపథ్యంలో పలు చర్చలకు దారితీస్తోంది.శ్రీలీల తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ చిన్న పాపతో ఉన్న ఫోటోలను అభిమానులతో పంచుకున్నారు. ఆ ఫోటోలలో పాపాయిని ఎంతో ప్రేమగా చేతుల్లోకి తీసుకుని, ముద్దుపెడుతూ కనిపించారు. ఇద్దరి ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరిశాయి. ఈ ఫోటోలకు "మా ఇంటికి కొత్త సభ్యురాలు.. మా మనసు దోచేసింది" (%ూాఎఆశీఅ్ శీ్ష్ట్రవ ష్ట్రశీబంవ, ×అఋుంఅశీఅ శీట్ ష్ట్రవ ష్ట్రముతీం%) అంటూ ఒక తెల్ల హార్ట్, దిష్టి తగలకూడదనే ఎమోజీలను జోడించి పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు ఏ.ఆర్. రెహమాన్ స్వరపరిచిన "ఛోటీ సీ ఆశా" పాటను నేపథ్య సంగీతంగా జతచేయడం విశేషం.ఈ పోస్ట్ చూసిన అభిమానులు, నెటిజన్లు శ్రీలీలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఆ చిన్నారి శ్రీలీల కుటుంబ సభ్యురాలా లేక ఆమె మరో చిన్నారిని దత్తత తీసుకున్నారా అనే దానిపై స్పష్టత లేదు. చాలామంది ఆమె మళ్లీ దత్తత తీసుకుని ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు. దీనికి కారణం లేకపోలేదు.

# అమెరికాలో కన్నప్ప ప్రచారం




మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు
మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

# రావిడపూడిచిరు సినిమాపై భారీ అంచనాలు



చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు
మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి న య ం న తా ం నటించనున్నట్లు వార్తలు వ స్తు న్నా ం ు ు . నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది.